# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 176 పేజీలు - 8 మంగళవారం 20 మే 2025


## బెంగళూరు అతలాకుతలం

**తొలి అక్షరం/బెంగళూరు, మే 19:** బెంగళూరులో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. ఈ ఏడాది అత్యధికంగా నమోదైన కుండపోత వానతో ఐటీ నగరం అతలాకుతలమైంది. కెంగేరి, కోరమంగళ, మరతళ్లి, ఆర్ఆర్ నగర్, హెచ్ఎస్ఆర్ లేఅవుట్ ఏరియాలు వరద బీభత్సానికి విలవిల్లాడాయి. గరిష్ఠంగా కెంగేరిలో 13 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మాన్యత టెక్‌పార్క్‌లో మోకాలు లోతు నీళ్లు నిలిచాయి. దీంతో సోమవారం ఉదయం రంగంలోకి దిగిన సహాయ బృందాలు ఇండ్లలో చిక్కుకున్న ప్రజలను పడవలు, ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలా ప్రాంతాల్లో రోడ్లపై వాహనాలు నిలిచిపోయాయి. మహానగర పాలక సంస్థ అధికారులు మోటర్ల ద్వారా నీటిని తొలగించే చర్యలు చేపట్టారు.నీటిని తట్టుకునే నీటి నిర్వహణ వ్యవస్థలో లోపాల కారణంగానే ప్రతీసారి చిన్న పాటి వర్షానికి కూడా బెంగళూరు మునిగిపోతున్నదని ప్రజలు, నెటిజన్లు సోషల్‌మీడియా వేదికగా అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్






**తొలి అక్షరం/అమ్రాబాద్,మే19:** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నా మని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే వివరాలు 2లో

## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై
# సుప్రీం ఆగ్రహం

- మొక్కుబడి క్షమాపణలె అంగీకరించలేమని వెల్లడి
- కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 19:** ఆర్మీ అధికారిణి కర్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని ఆదేశించింది. మొక్కుబడి క్షమాపణలు అంగీకరించలేమి హెచ్చరించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది. క్షమాపణలు ఎక్కడ చెప్పారు? వివరాలు 2లో

## మళ్లీ కోవిడ్ కలకలం

### - నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్



**తొలి అక్షరం/ముంబై, మే 19:** కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తో ంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా వివరాలు 2లో

## 12 మంది పాక్ ఏజెంట్లు అరెస్ట్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 19:**దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్‌కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్థాన్‌కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో , ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ దారిలో ట్రావెటర్ యూ ట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటి వరకూ అరెస్టు అయ్యి ఇంటరాగేషన్‌లను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్ ఇరుగుపొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర దశల్లో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్‌నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు , యుపి నుంచి ఒక్కరు పట్టుబ డ్డారు. పలు రకాలుగా పొరుగుదేశం ప్రోద్బ లాలకు లొంగి వీరు రహస్య సమాచారం తెలియ చేసినట్లు, కొందరు తాము ఏమి చేస్తున్నామనేది తెలియని దశలో ఏజెంట్లుగా మారినట్లు వెల్లడైంది. పాకిస్థాన్ ఇంటలిజెన్స ఆపరేటివ్స్ (పిఐఒ)లకు కీలక సమాచారం వెల్లడించడం వీరి డ్యూటీగా మారింది. పూర్తి స్థాయి దర్యాప్తుల తరువాత ఈ డజన్ మంది ఏ మేరకు సమాచారం ఏ స్థాయిల్లో లోగుట్టు అందించారనేది వెల్లడి కానుంది. ప్రత్యేకించి పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ఆపరేషన్ క్రమంలోనే భారతీయులు అనేకులు పాక్ ఏజెంట్లు అయినట్లు తెలిసింది. ఎక్కువగా భారత భద్రతా సంస్థలతో సంబంధాలు ఉన్న యువతను విద్యాధికులను నిరుద్యోగులను ఎంచుకుని వారికి భారీ స్థాయి ధనం , ఇతరత్రా విలాసాలకు అలవాటు చేసి ఈ విషవలయంలోకి దింపినట్లు గుర్తించారు.




### ఆందాల పోటీలకు రూ.300 కోట్లు...
## పుష్కరాలకు రూ.35 కోట్లా ...?
### - రేవంత్‌ను నిలదీసిన బండి సంజయ్

**తొలి అక్షరం/కాళేశ్వరం:మే 19:** సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి కలయికతో ప్రఖ్యాతిగాంచిన త్రివేణి సంగమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు పుణ్యస్నానం చేశారు. అనంతరం ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన వివరాలు 2లో

## డిక్లరేషన్లు కాదు..
# డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే19:** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బందించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే వివరాలు 2లో

### కబ్జాదారుల పీడ వదిలించిన
# హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



## మరో నాలుగు రోజులు వర్షాలు..

- ఉపరితల ఆవర్తన ప్రభావం
- తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే19:**మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరి కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, వివరాలు 2లో

## ఆందాల పోటీలకు రూ.300 కోట్లు... పుష్కరాలకు రూ.35 కోట్లా ...?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కారాల స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద పుష్కర పండగకు విడుదల చేసిన 35 కోట్ల రూపాయలు ఏర్పాట్లకు సరిపోవన్నారు. యూపీ రాష్ట్రంలో కుంభమేళా కు 50 కోట్ల మందికి బీజేపీ ప్రభుత్వం సరిపడ నిధులు విడుదల చేసి ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పుష్కరాలను కుంభమేళ తరహాలో కోట్లాది మందిని తరలించి ఘనంగా నిర్వహించే వాళ్ళమని చెప్పారు. అందాల పోటీలకు రూ. 300 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడం ఏంటి? అని ప్రశ్నించారు.పుష్కరాలను ఈ ప్రాంతానికి పరిమితి చేయడం పద్ధతి కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వచ్చే పుష్కరాలకు ఎక్కువ బడ్జెట్ విడుదల చేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో కాళేశ్వరానికి చెడ్డపేరు వచ్చిందని.. పుష్కరాలతోనైన మంచి పేరు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కోట్లు వెచ్చించిన నిధులు విడుదల చేయలేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ. 200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ కోవిడ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలు కోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తు న్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్.. తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం.మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్ల లో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే19:** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

- ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా..?
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే19:** అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

## నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై సుప్రీం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

ఎలా చెప్పారు? సారీ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు- నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏంటని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్యలపై విచారణ కోసం మంగళవారం ఉదయం 10 గంటల్లోపు సిట్‌ను ఏర్పాటు- చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్‌లు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.

## కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే19:** భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది. అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు- వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురై స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది.ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదులను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతున్నారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 145లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఇందులో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో ప్లాట్లు- కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలం తనదని శివ దురా ప్రసాద్ అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం ప్లాట్ల యజమానులను స్థలంలోకి రాకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. దీంతో బాధితులందరూ కోర్టుకు వెళ్లి 2024 సెప్టెంబర్‌లో స్థలాలను దక్కించుకున్నారు. న్యాయస్థానం ప్లాట్ల యజమానులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదు. బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. హైడ్రా సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టింది.యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరో నాలుగు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

## డిక్లరేషన్లు కాదు..డెడికేషన్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెళ్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం: డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/అమ్రాబాద్,మే19:** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

# పట్టణంలో నిర్వహించే అభివృద్ధి పనులను వేగంగా చేయించండి

● జిల్లా కలెక్టర్‌ను కోరిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. అట్టి పనులను పూర్తి చేయడంలో సంబంధిత కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరివల్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విమర్శలకు గురై ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. ఇట్టి అంశంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావుని కలిసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా పట్టణ అభివృద్ధి పనుల విషయంలో డబల్ బెడ్ రూమ్లు ప్రభుత్వ సొమ్మంతా దుర్వినియోగంకి గురవుతున్నాయి. నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లోని అన్నిటిని ఆకతాయిలు పూర్తిగా విధ్వంసం చేస్తున్నారు అధికారులకు పట్టింపు పర్యవేక్షణ లేకుండా ఉన్నది. అదేవిధంగా భువనగిరి పట్టణంలో చరిత్రాత్మకమైన రహదారి బంగ్లా దానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతనంగా మంత్రి పదవి బాధ్యతలు చేపట్టగానే భువనగిరి రహదారి బంగ్లా మరమతుల కొరకు 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దానిని కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండా సగంలోని ఆపివేసి రహదారి బంగ్లాకు తాళం వేయడంతో అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అని అన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేసి రోడ్లపై చిరు వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వచ్చి వాళ్లకు ఉపాధి కల్పిస్తూ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం తొలగిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బొమ్మయిపల్లిలో శిధిల అవస్థలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని హై టెన్షన్ వైర్లను ఇందిరానగర్ లోని ఇరుకైన గల్లీలలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై నమ్మకం వచ్చే విధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులతో వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, పిట్టల బాలరాజ్, దాసరి మధు, బట్టు మహేందర్, సిరిపంగ శివలింగం, ఇటుకల దేవేందర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతుడు గజ్జెల్లి రాజయ్య కుంటుంబానికి ఆర్ధిక సహాయం

● కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సౌజన్యంతో...



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో(తేదీ:18 /05/2025 రోజున ఉదయం 8.00 గంటలకు)ఆదివారం రోజున గజ్జెల్లి రాజయ్య అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాలే మల్లేష్,మాజీ ఎంపీటీసీ సుంకరి పర్శరాములు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపెల్లి నరసయ్య, వార్డ్ మెంబర్స్ వాడబోయిన్ సుధాకర్, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, సుబ్బురు కనకయ్య, కొత్తపెల్లి యాదగిరి,బత్తిని మహేష్, కాల సురేందర్, జట్ట నరసయ్య, పోకల రామచంద్ర,మిరియాల రాజయ్య, ఆరంశెట్టి కిష్టయ్య, గజ్జెల్లి నరసయ్య, గజ్వేల్ శ్రీరాములు, గజ్జెల్లి ఐలయ్య, అల్లం శెట్టి సందీప్, గజ్జెల్లి పరశురాములు, జంపాల మచ్చగిరి, కొత్తపెల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ పచ్చదనం: వన ప్రేమికుడు సమ్మయ్య





**తొలి అక్షరం/నెక్కొండ మే 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పిట్టకాల్ బోడ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాజీ తండాలో వన ప్రేమికుడు సమ్మయ్య స్వచ్ఛభారత్ పచ్చదనం కార్యక్రమం భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ సూర్య నాయక్ వారి ఆధ్వర్యంలో దుర్గామాత సేవాలాల్ మహారాజు మేరా మా యాడి దేవాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ లావుడియా కర్ణ వీరన్న నాయక్,వారిచే దేవాలయం ఆవరణలో మర్రి మొక్కను నాటించడం జరిగింది. వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ స్వచ్ఛభారతావాని కోసం శ్రమదానం చేయాలి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచాలన్నారు. మనమందరం నాటిన ఈ మర్రి మొక్క మహావృక్షం అయ్యి వటవృక్షంగా మారి భవిష్యత్తు తరాలకు ఈ దేవాలయం లోకి వచ్చిన మానవాళి ప్రాణకోటి జీవులకు మంచి గాలి నీడ ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. నా యొక్క సేవ భావమును గుర్తించి శాలువతో సత్కరించి పారితోష్కం అందించిన మాజీ వార్డ్ మెంబర్ కర్ణ వీరన్న నాయక్ వారికి హనుమాన్ మాల భక్తులకు వన ప్రేమికుడు సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. తండా వాసు ప్రజలందరికీ స్వచ్ఛతనం పచ్చదనం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల భక్తులు కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోత్ వీరన్న నాయక్ ధరావత్ లక్ష్మణ్ నాయక్ ధరావత్ వీరన్న నాయక్ లావుడియా ఈశ్వర్ నాయక్ భానోత్ మహేందర్ నాయక్ బాదావత్ రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కిరాణా జనరల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రజల మనిషి రాజన్న





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మరియు పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో కిరాణా, జనరల్ ఓనర్స్ అసోసియేషన్–చౌటుప్పల్‌నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,మాజీ కౌన్సిలర్ సంధగల్ల విజయ సతీష్, కొయ్యడ సైదులు, బాల క్రిష్ణ, నాయకులు చింతల సాయిలు, ఆవుల యేసు, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మహమ్మద్ చాంద్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు గ్రామ పంచాయతీ సిబ్బంది కుటుంబ సభ్యులకు ఆర్ధిక సహాయం

● 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల చనిపోయిన గ్రామపంచాయతీ సిబ్బంది మోత్కూరు పద్మమ్మ భర్త మోత్కూర్ శంకరయ్య మరణించిన సందర్భంగా పిఎసిఎస్సి బ్యాంక్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పిఎసిఎస్సి బ్యాంకులో ఎవరు అయితే అప్పు తీసుకుంటారో వారు అకాలగా మరణం చెందిన ఎడల వారికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని బ్యాంక్ ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల తాజా మాజీ జడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, పిఎసిఎస్సి బ్యాంక్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తండ నరసింహ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, బ్యాక్ సిబ్బంది బిక్షపతి, మొగిలిపాక మాజీ ఎంపీటీసీ రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ సంఘపక సతీష్, సంఘపాక నరసింహ, వస్తుపుల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తువుల బుచ్చయ్య, మేడి యదయ్య, నర్సింహా, శ్యామల,వస్తుపుల సైదులు, జంగులు ,తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయాలకు చుక్కాని సుందరయ్య తన జీవితమంతా పోరాటమే

● సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**తొలి అక్షరం/రామన్నపేట మే 19:** భారత రాజకీయాలకు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయాకమని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో నాయకులతో కలసి సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజలకు అంకితమిచ్చిన మచ్చ లేని కమ్యూనిస్టు నాయకుడు సుందరయ్య అన్నారు.చిన్న తనంలోనే స్వతంత్రోద్యమంలో పనిచేసి తెలంగాణా రైతంగ పోరాటానికి నాయకత్వం వహించి దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించాడన్నారు. ఉత్తమ పార్లమెంటీరియన్ గా దేశంలో కీలకమైన చట్టాలు చేయడంలో సుందరయ్య పాత్ర కీలకమైనదని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సంఘం ఏర్పాటు చేసి కూలీ పెంచాలని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని పోరాడు. పేరులో కులం తోకని కత్తిరించుకొని కుల అసమానతలకు వ్యతిరేకంగా కింది వర్గాల ప్రజల్ని చైతన్యం చేశాడన్నారు. పేదల పక్షాన పోరాడటమే సుందరయ్యకు మనమిచ్చే ఘన నివాళిఅని అన్నారు.సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,మాజీ ఉప సర్పంచ్ ఎండీ రషీద్, బోడిగే రజిత,శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, కొమ్ము అంజయ్య, ఎర్ర సాయులు, బోడిగే సుదర్శన్,లతీఫ్, భీంపాక ప్రశాంత్,జంగిలి కుమార్, ఇర్వి రవిజ్యోతి, ఎర్ర చైతన్య,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# తిరంగయాత్రను జయప్రదం చేయండి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున జరిగే తిరంగా యాత్రను పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరసయ్య కోరారు. గుండాల మండల కేంద్రంలో సోమవారం రోజున బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పహల్గం దాడి తర్వాత దాయాది దేశమైన పాకిస్తాన్ పై భారత సైనికుల వీరోచిత పోరాటంపై సంఘీభావంగా దేశమంతట తిరంగా ర్యాలీ చేపట్టనున్న జిల్లా కేంద్రంలో నిర్వహించే తిరంగా యాత్రకు మాజీ మంత్రి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరు కానున్న దృష్ట్యా మండల పరిధిలో ప్రతి గ్రామ నుండి ఈ యాత్రకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పింగళి విజయ రెడ్డి, మచ్చ వివాకర్ రెడ్డి, వెంపటి సురేష్, కప్పరి నాగిరెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో సోమవారం రోజున దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుందరయ్య విగ్రహానికి పూలమాల సమర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు,రాగిర్ కృష్ణయ్య, జిల్లా నాయకులు గాజుల ఆంజనేయులు,పాల్గొన్నారు.

# పెండెం జానమ్మ మృతికి సంతాపం తెలిపిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తౌర్ర విష్ణు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామానికి చెందిన పెండెం నాగార్జున మాతృమూర్తి పెండెం జానమ్మ మృతి చెందారు. మరణవార్తను తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆత్మకూరు(ఎం)పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మరణించిన పెండెం జానమ్మ మృతికి సంతాపం తెలిపారు . మాతృమూర్తి మరణంతో పుట్టెడు శోకంలో ఉన్న విశ్రాంత ఉపాద్యాయులు పెండెం నాగార్జునకి మనో ధైర్యం కల్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరుకున్నాను అని వారు అన్నారు.

# ట్రాక్టర్ బోల్తా.... మహిళ మృతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండుర్ మండలం కాటేపల్లి గ్రామం వద్ద రాయిగిరి–మోత్కూర్ ప్రధాన రహదారిపై ట్రాక్టర్ బోల్తా మహిళ మృతి. మృతురాలు మోటాకోండుర్ మండలం ముత్తిరెడ్డిగూడెం(చాడ)గ్రామ పంచాయతీకి చెందిన గ్రామస్తురాలుగా గుర్తింపు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో పాత బస్టాండ్ దగ్గరలో సోమవారం రోజున ఆర్ కే టైలర్ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రారంభించారు. మరియు యాదగిరిగుట్ట మండలంలోని గుండ్లపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాలులో బీసీ కాలనీకి చెందిన దండ్ల బాల నరసింహ వాళ్ల కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు, మీత్రులు ఉన్నారు.

# తుంగ గోవర్ధన్ కుటుంబానికి ఆర్థిక సహాయం...


**- సింగిల్ విండో వైస్ చైర్మన్ రామన్నపేట అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట మే 19:** సిరిపురం గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన తుంగ గోవర్ధన్ కుటుంబానికి రామన్నపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 60000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆ కుటుంబానికి నిరంతరం అందుబాటులో ఉండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబమైన తుంగ గోవర్ధన్ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆర్థిక సహాయం అందించినవారు బండ శ్రీనివాస్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఏళ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్ట నరసింహారెడ్డి, దంతూరి రామయ్య, బెల్లంకొండ అండాలు, కట్ట సతీష్ రెడ్డి, కట్ట అంజిరెడ్డి, కూనూరు రమేష్ తదితరులున్నారు .

# ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన రైతులు





**తొలి అక్షరం/రామన్నపేట మే 19:** రామన్నపేట మండలం నీర్నంల నుండి బోగారం గల నక్షమార్గాన్ని కొంతమంది దుర్మార్గులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలకు బాట లేకుండా కబ్జా చేసినారు ఈ భూమి మాది మేం కబ్జాలో మాత్రమే ఉన్నాం నక్ష ప్రకారం ఏం లేదు మిగతా రైతులను ఇబ్బందికి గురి చేస్తుంటే ఆ రైతులు బాధలు తట్టుకోలేక స్థానిక ఎమ్మార్వో లాల్ బహదూర్ కి భోగారం నుండి నీర్నంల కి నక్ష ప్రకారం బాట ఇప్పించగలరని బోగారం నీర్నంల గ్రామ రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో రైతులు చల్లా సత్య ప్రకాష్ చల్ల యాదయ్యచల్ల అంజయ్యకొత్త గణేష్ కొత్త విష్ణు కొత్తకోనూరు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

**● తాసిల్దార్‌కు వినతి పత్రం**



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 19:** అఖిలభారతరైతుకూలిసంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంర్యంలో రైతాంగసమస్యలపై శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రంఇవ్వడంజరిగింది. నకిలీ,కల్తీ, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, విచ్చలవిడిగా వ్యాపారులు రైతులకు అంటగడుతున్నారు. వీరిఏజెంట్లు మిర్చి విత్తనాలు పట్టుకొని గ్రామాల్లో తిరుగుతూ అమాయక రైతులకు అంటగడుతూ మోసగిస్తున్నారు. రైతాంగం ఈ నకిలీ విత్తనాల వలనమోసపోతున్నారు. పంట దిగుబడి రాక, పెట్టిన పెట్టుబడి చేతికి రాక తీవ్రంగా నష్టపోయి చాలామందిరైతులు కూలీలుగా మారి పట్టణాలకు వలస వెళ్తున్నారు. కొంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కావున తక్షణమే మార్కెట్లో కల్తీ,నకిలీఎరువులు, పురుగుమందులు, విత్తనాలనుఅరికట్టాలి.నకిలీ,కల్తీ, విత్తనాలు అమ్మే వ్యాపారులపై పిడి.చట్టాన్నినమోదు చేసి, కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి. వారి వ్యాపారకేంద్రాలు/షాపులను సీజ్ చేయాలి. సన్నకారు, పేద, ఎస్ టి,ఎస్సి రైతులకు నాణ్యమైన విత్తనాలను ఉచితంగాసరఫరాచేయాలి. వ్యవసాయపరికరాలనుకూడా సబ్సిడీపై సరఫరా చేయాలి. పెండింగ్లోఉన్నరైతుబంధును ఎలాంటివివక్షలేకుండాఅందరికీ ఇవ్వాలి.= కౌలురైతులకు కూడా రైతుబంధు భేషరతుగా ఇవ్వాలి. గతంలో జరిగినట్లుగా యూరియాకు కొరత లేకుండా రైతులు ఇబ్బంది పడకుండా సరిపడాయూరియాను, కాంప్లెక్స్ ఎరువులను ముందే నిలువచేయాలి.ఉపాధి హామీ పనులను200 రోజులకుపెంచివ్యవసాయరంగానికి కూడా వర్తింప చేయాలి. మపచ్చిరొట్ట పైరు విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలి. తెగిన చెరువులు, కుంటలు, తదితరనీటివనరులనుతక్షణమే పునరుద్ధరించాలి. ఈ కార్యక్రమంలో "అ.భా. రైతు-కూలీసంఘం"మహబుబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బండపల్లివెంకటేశ్వర్లు, జిల్లానాయకులు ఆలకుంట్ల సాయిలు, జాటోతుబిక్షపతి, ఆకుల యాకూబ్ తో పాటు మండలనాయకులు,కార్యకర్తలు, ఉప్పల్ రెడ్డి, బాదావత్ శంకర్, బాదావత్శ్రీను, గుగులోతు లక్ష్మీ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు 500 వేతనం చెల్లించాలి..

**● అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అలకుంట్ల సాయిలు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు రమే19:** ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు వేతన చట్టం అమలు చేసి 500 రూపాయలు చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు.సోమ వారంనెల్లికుదురు మండలం రామన్నగూడెంగ్రామంలోఅఖిలభారత రైతు కూలి సంఘంఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు పనులను క్షేత్ర స్థాయిలో పరి శీలించారు.అనంతరం కూలీలను ఉద్దేశించి సాయి లు మాట్లాడుతూ,రోజువారి కూలి కనీస వేతన చట్టం ప్రకారం 600 ఇవ్వాలని అఖిల భారత రైతు సంఘం డిమాండ్ చేస్తుందని ప్రతిరోజు మండుటెండలో కూలీలురోజు పనిచేసినప్పటికీ కూలీలకి ఒక్కో మనిషికి 200 రూపాయలు మాత్రమే ఉపాధి హామీ కూలికి చెల్లించడం చాలా దారుణమన్నారు.కనీస వేతనం చట్టం ప్రకారం మనిషికి సగటున 500 అయినా ఇవ్వాలని ఇప్పుడున్న పరిస్థితుల్లో రెండు వేలురూపాయలు కిరాణా కొట్టుకుపోతే సంచిలో కూడా రావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రమకు తగిన ఫలితాన్ని కూలీలకు ఇవ్వాలి కూలీల పని దగ్గర త్రాగునీరు గాని కనీస సౌకర్యాలు లేక పోవడం విడ్డూరమన్నారు.సంబంధిత మండలాధికారి ఎంపీడీవో స్పందించి కూలీలకి అన్ని రకాల వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఏఐకేఎంఎస్ తొర్రూరు డివిజన్ నాయకులు ఆశోద యాకూబ్, కూలీలు ఐలయ్య, తెరాల నరసయ్య పాశం నరసయ్య,ఆది మల్లయ్య, పాశం సోమక్క, ఎల్లయ్య, రాములు, వెంకన్న, సీతమ్మ, సుంకరి యాకలక్ష్మి,కేతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ

**● పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 19:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గందేశంకర్ మరియు కోశాధికారి పోలా శశిధర్ , కల్వ మాణిక్యం, శివ కరుణాకర్, వినోద్, ప్రవీణ్,ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఏం సాని శ్రీనివాసులు, ప లభట్ల పాండు రంగం, పెద్ది రామ్మోహన్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ , దండు రామ్మోహన్ గడ్డం నందకిషోర్ దండు శ్రీనివాస్, పలబట్ల శివకుమార్, గడ్డం ఆంజనేయులు చెరుకుపల్లి సురేష్, గుంత సత్యనారాయణ, గజవాడ యశ్వంత్ రాజ్, దండు నవీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డు బీసీ కలనీలో ప్రైమరీ స్కూల్లో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

**● పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మరియు పట్టణ కేంద్రంలోని 10,వ వార్డు బీసీ కాలనీలో ప్రైమరీ స్కూల్లో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య.ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,ఎంఈఓ గురువా రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త బాబు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,ఎండీ కరీంలాల్,మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ, కొయ్యడ సైదులు, నాయకులు బత్తుల విప్లవ్, చింతల సాయిలు, ఆవుల యేసు, శ్రీను సూర్య,ఎండీ ఎజాస్, మహమ్మద్ చాంద్ భాష, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి సేవలు భేష్...: మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు





**తొలి అక్షరం/నెల్లికుదురు/ మే19:** ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య సేవలు,సామాజిక సేవలు,శిబిరాలు నిర్వహించడం అభినందనీయం మని మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు అభినందించారు. సోమవారం మండల కేంద్రంలో ప్రగతి సేవా సమితి,హైదరాబాద్ శంకర కంటి ఆస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించ ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ ఎస్సైశివరామకృష్ణ , ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను,మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి పిఎసిఎస్ రిటైర్డ్, సి ఈ ఓ గడ్డం యాలాద్రి, వెంకట రెడ్డి పాల్గొని తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముప్పది సంవత్సరాలుగా నిర్వహిస్తూ సామాజిక ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని,ప్రస్తుతం ప్రగతి సేవా సమితి ఆర్థిక అక్షరాస్యత తో పాటు ప్రజా రోగ్యం తమ బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీ యమన్నారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 75,మంది పరీక్షలు చేసుకోగా 48 మంది నీ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసంపంపడం జరిగిందని మండల కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మండల కో ఆర్డినేటర్ వెంకన్న సేవలను,క్యాంప్ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో శంకర ఆసుపత్రి మేనేజ్మెంట్ అధికారి రాజేష్ శ్యామ్ విలేజ్ కోఆర్డినేటర్లు ఏర్పుల మహేంద్ర చినపాక మహేశ్వరి, బొల్లంపల్లి సంధ్య బండి రాధిక వాలంటీర్స్ వంశీ అసోద మానస బాణాల శృతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణరెడ్డి మృతి చాలా బాధాకరం: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 19:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి తిమ్మాపురం నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమా లలు వేసి సంతాపం తెలియజేశారు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి.కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి జినుకల ప్రభాకర్ ,పూస బాల కిషన్ ,బత్తుల కృష్ణ గౌడ్, రచ్చ లక్ష్మణ్ గుత్తా. నర్సిరెడ్డి ఎండి రేహాన్ జెల్లా వెంకటేశం ఎండి అక్రమ్, జమీరుద్దీన్, కోటా సుధాకర్ కొమ్ము శేఖర్,పాల్గొన్నారు

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

**● సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నాడు ఆర్టీసీ కార్మికుల కోసం మద్దతుగా చేసిన పోరాటంలో భాగంగా సోమవారం కోర్టుకు హాజరైన సిపిఐ శ్రేణులు ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నాటి కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే వారికి మద్దతుగా సిపిఐ శ్రేణులు మద్దతుగా ఆందోళన చేస్తే 40 మంది పై అక్రమంగా కేసులు పెట్టారని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కోర్టు కు హాజరైన వారిలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, ఎండి ఫాతిమా, మంద శంకర్, ఎర్రోజు పద్మ, కూరాకుల పాల్, మర్కాల విజయలక్ష్మి, ఐలయ్య, రమేష్,మాధవి,వినోద,శ్రీనివాస్ తదితరులు హాజరైనారు.



# ప్రైవేట్ హాస్పిటల్స్ ఆకస్మిక తనిఖీ






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ఆసుపత్రికి వచ్చినవారందరికి కనిపించేవిదంగా ఆసుపత్రి ఆవరణలో ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబందనలను అనుసరించి మాత్రమే రుసుములను తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోని అందరికీ కనిపించే విధముగా ప్రదర్శించాలని పేర్కొంటూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబంధనలను ఉల్లంగించినట్లైతే అట్టి ఆసుపత్రులకు షో కాజ్ నోటీసులను జారీ చేసి వారి అనుమతి పత్రాలను రద్దు చేయడం కానీ లేక అపరాధ రుసుములను విధిస్తామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, స్కానింగ్ చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు విధిగా పెట్టాలని, ఫామ్ –Fలు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలుపుతూ ఫామ్–ఎఫ్ ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.ఈ తనికీల కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ఈఓ లోక్య, ఎల్డి.కంప్యూటర్ లు అరుణ్ మనోహర్ , సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణ

- ఈ కార్యక్రమం రామాయణ ఇతిహాసాలను ప్రతిబింబిస్తుంది
- మే 22 గురువారం సాయంత్రం 4:00 గంటలకు షాద్ నగర్ లోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి వీర హనుమాన్ విజయ యాత్ర



**తొలి అక్షరం/షాద్ నగర్, మే19:** పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ చేతుల మీదుగా వీరహనుమాన్ విజయయాత్ర పోస్టర్ ఆవిష్కరణ మరియ ఆహ్వానించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్తు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో లో ప్రతి సంవత్సరం విశ్వహిందు పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీరహనుమాన్ విజయ యాత్ర ని ఈసారి కూడా మే 22 గురువారం సాయంత్రం 4:00 గంటలకు షాద్ నగర్ లోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీకే అరుణమ్మ మాట్లాడుతూ షాద్నగర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర లో ప్రతి హిందువు కుటుంబ సమేతంగా విచ్చేసి యాత్ర లో పాల్గొనాలని, హనుమాన్ జన్మోత్సవాన్ని హిందువులందరు లంకా దహనం లో హనుమంతుల వారి శక్తి సమర్థ్యలకు నిదర్శనం గా వీర హనుమాన్ విజయం గా జరుపుకుంటామని ఈ కార్యక్రమం రామాయణ ఇతిహాసాలను ప్రతిబింబిస్తుందని కావున ప్రతి ఒక్క హిందూ యువకుడు తమ బాధ్యతగా ఈ కార్యక్రమం లో పాల్గొని వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ హిందూ యువతకు పిలుపు నిచ్చారు.

# భువనగిరిలో పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం ఆవిష్కరణ

- ఆవిష్కరించిన సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** భువనగిరి పట్టణంలో సోమవారం రోజున పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహన్ని ఆవిష్కరించిన సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు.అనంతరం అమరుల కుటుంబాల ఆత్మీయ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు.

# విద్యార్థిని,విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

- కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో సమ్మర్ క్యాంప్ ముగింపు: జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** గూడూరు మండలంలోని బ్రహ్మణపల్లి చెందిన కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఈనెల 05-05-2025 నుండి 19-05-2025 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ సమ్మర్ క్యాంప్ లో సోమవారం వివిధ కేజీబీవీ లకు చెందిన విద్యార్థినీలు హాజరయ్యారు. ఈ క్యాంప్ నందు రిసోర్స్ పర్సన్స్ ( సి ఆర్ పి) లు విద్యార్థినీలకు వివిధ రకాల స్కిల్స్ మ్యూజిక్, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్ ఆట పాటలతో నేర్పించారు 19-05 - 2025 క్యాంప్ చివరి రోజున జరిగిన కార్యక్ర మానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, జి ఈ సి ఓ విజయకుమారి హాజరై విద్యార్థినీల యాక్టివిటీస్ పరిశీలించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని తద్వారా మానసిక ఆరోగ్యంగా ఉంటారని సూచించారు, ఈ సమ్మర్ క్యాంప్ కార్యక్రమం విజయవంతంగా ముగిసినదని, భవిష్యత్తులో కూడా ప్రతి కేజీబీవీ లో ఇటువంటి సమ్మర్ క్యాంప్ లు నిర్వహించి విద్యార్థినీల అభివృద్ధికి తోడ్పడుతామని పెర్కోన్నారు. అనతరం ఈ క్యాంప్ లో ఉత్తమ విద్యార్థినీలకు పురస్కారాలను అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ ఆజాద్, మండల ఎం ఈ ఓ రవికుమార్, ఎస్ ఓ సునిత, స్వర్ణలత, భవాని, సరస్వతి, మున్ని, నీలిమ , సోమలక్ష్మి, వివిధ కేజీబీవీ ప్రత్యేక అధికారులు కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం అన్యాయం

- మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు త్రాగు, సాగునీరు అందించాలి: గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల డిమాండ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించేందుకు విడుదల చేసిన జీవో నెంబర్ 98 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గార్ల పట్టణ కేంద్రంలో గోదావరి జల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మున్నేరు ప్రాజెక్టును పెండింగ్లో ఉంచి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. మున్నేరు ప్రాజెక్టును జీవోలకు, సర్వేలకు పరిమితం చేసి ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగునీరు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేయడమే గాక మున్నేరు నీళ్లను సైతం ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేసే కుట్రలో భాగంగానే మున్నేరు నీటిని సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించడానికి 98 జీవోను విడుదల చేస్తూ 162 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టడానికి సిద్ధపడిందన్నారు. 100 కోట్లతో రూపాయలతో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే గార్ల, డోర్నకల్, కారేపల్లి, కామేపల్లి, ఖమ్మం రూరల్ మండలాలకు సాగు, తాగు నీరు అందుతుందని తెలిపారు. పాలక పక్షాలు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల పట్ల పూర్తి వివక్ష పూరిత వైఖరి అవలంబించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. జీవో నెంబర్ 98 ను రద్దు చేసి, మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగు నీరు ఇచ్చేంత వరకు ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు గుగులోత్ సక్రు, గౌని భద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఎం నాయకులు సాంగు నాగేంద్ర పవన్ కుమార్, టీజేఎస్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, బిఆర్ఎస్ నాయకులు ముంగి రాములు, మహిళా శ్రేణులు డి శారద, ఏ అనసూర్య, ఎం భారతి, బి రాధ, నరసింహ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభల కరపత్రాన్ని, పోస్టర్ లను మహబూబాబాద్ లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిసిడిఓ విజయకుమారి, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ లు ఆవిష్కరించారు.ట్రైబల్ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈనెల 30వ తేదీన వరంగల్ లోని హరిత కాకతీయలో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ద్వితీయ మహాసభలు జరగనున్నాయి.టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవినాయక్ ఆద్వర్యంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బానోతు లక్ష్మణ్, జిల్లా ప్రచార సహాయకార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, శ్రీకుమార్, గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలించిన ఆర్డీవో కృష్ణారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కింద పైలట్ ప్రాజెక్ట్ కింద ఆత్మకూరు(ఎం)మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీని ఎన్నిక చేసి ఇళ్ల నిర్మాణం పనులకు అనుమతులు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణ పనులు యొక్క పురోగతిని సోమవారం రోజున తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణం పనులను ఆకస్మికంగా పరిశీంచిన భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి.వీరివెంటా ఆత్మకూరు(ఎం)తహసీల్దార్ వి లావణ్య,మహిళ సంఘం అధ్యక్షురాలు దాచ శ్రీలత శ్రీహరి,ఇళ్ల లబ్ధి దారులు బొంత దయాకర్, తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కొర్రీలు పెట్టకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్ల సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ శాఖ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరిగే అవకతవకలపై అధికారులను నిలదీసి ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరే విధంగా కమ్యూనిస్టు కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించడం లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని , ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగొడుతూ పాలన చేస్తూ, రాజ్యాంగ వ్యవస్థలను సంక్షోభంలో నెట్టే విధానాలకు పాల్పడాన్ని ప్రజాస్వామికవాదులు ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు.నీలికుర్తి గ్రామ కార్య దర్శిగా అనపర్తి సత్యంను ఐదుగురినీ కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నీలికుర్తి గ్రామ కమిటీ సభ్యులు ఇటీవల ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ గా ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు.సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న, గాడిపల్లి వెంకన్న, మల్లేష్, శీను, రవి పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్లను రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆవిష్కరించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్లో ప్రవేశానికి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూఓ శ్రీనివాస రావు, ఆర్ఎల్సీ రమేష్ లాల్ హట్కె, ప్రిన్సిపాళ్లు జి. శ్రీనివాస్ రావు, ఎం.డి రహీం, వనజ, రిజ్వానా, స్వప్న పాల్గొన్నారు.



# షాద్ నగర్ ఏసిపి ఎన్.సి రంగస్వామి బదిలీ

- షాద్ నగర్ నూతన ఏసిపిగా లక్ష్మీనారాయణ

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 19:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్.సి రంగస్వామి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల లో భాగంగా రంగస్వామి రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు. అదేవిధంగా రంగస్వామి స్థానంలో మహబూబ్ నగర్ సిసిఎస్ విభాగం లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టనున్నారు. రంగస్వామి ఏసీపీగా దాదాపు రెండు సంవత్సరాలకు పైగా సేవలు అందించారు.



## కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్

**తొలి అక్షరం/కోరుట్ల మే 19:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ క మిటీ కార్యాలయంలో ఏఎంసీ చై ర్మన్ కూన గోవర్ధన్ హమాలీ,చా టా,దడువాయి కార్మికులకు బట్ట లు పంపిణీ చేశారు.అనంతరం చై ర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్లో పనిచేసే కార్మికు లకు ప్రతి సంవత్సరం లాగా ఈ సం వత్సరం బట్టలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే కార్మికులు ఎండ లో నిరసించి పోకుండా ప్రతి కార్మికులకు ఓఆర్ఎస్ పాకెట్లు ప్రతిరో జు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరె డ్డి , కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి, పాల కవర్గ సభ్యులు అందే భవిత రా ణి ,పుల్లూరి నవీన్, సంగు గంగాధ ర్, పుల్ల శేఖర్ గౌడ్, పిడుగు అమృ తలాల్, అనిరెడ్డి రాజశేఖర్ , గూగ్లా వత్ ప్రభాకర్ ,మానాల లింగారెడ్డి, ఆపరేటర్ సతీష్ ,హమాలీ , చాటా దడ్వాయి కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై కలెక్టర్‌కు పిర్యాదు చేసిన ఎమ్మెల్యే సంజయ్

**తొలి అక్షరం/కోరుట్ల మే 19:**మెట్ పల్లి – కమ్మర్ పల్లి జాతీయ రహదారిపై మేడిపల్లి గ్రామా శివా రులో రాత్రింబవళ్లు అక్రమంగా మ ట్టి తరలిస్తూ కోట్ల రూపాయల ప్ర జాధనాన్ని కొందరు లూటీ చేస్తున్న విషయాన్నీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ని కలిసి పిర్యాదు చేసిన కోరుట్ల ఎ మ్మెల్యే డా.సంజయ్.తక్షణమే మై నింగ్ ఆపి ప్రజల సంపదను కాపా డాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతు కాంగ్రెస్ అంటేనే అక్రమార్కులు అ ని ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తే కాంగ్రెస్ నాయకులకు లాభం బీఆర్ఎస్ గె లుస్తే ప్రజలకు లాభమని ముందే చెప్పం అని ఎమ్మెల్యే సంజయ్ గుర్తుచేశారు.

## బిజెపి మల్లేపల్లి అధ్యక్షుడిగా ఆవుల మధు నియామకం

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 19 :** బిజెపి మల్లెపల్లి డివిజన్ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు ఆవుల మధు నియమితులయ్యారు. ఆవుల మధును బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జి.అంబేద్కర్, ఆసిఫ్ నగర్ ప్రెసిడెంట్ ముఖేష్‌లు ఆదివారం నాంపల్లిలో ఘనంగా సన్మానించి అభినం దించారు. మధు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి పార్టీ పదవిని ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలో పేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పుష్కర దర్శనానికి సతీసమేతంగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి

**తొలి అక్షరం/కాళేశ్వరం, మే 19:** సోమవారం కాళేశ్వరం త్రివేణి సంగమంలో కాళేశ్వరం పుష్కర దర్శనానికి సతీసమేతంగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింగారావు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాకు చెందిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి, అఖిల, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని, పి.డి.ఎం. కోర్టు సూపరింటెండెంట్ వీ. సదానందం, కోర్టు సిబ్బంది, న్యాయమూర్తి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు, సరస్వతి మాత చిత్రపటాన్ని అందజేశారు.



# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**తొలి అక్షరం/నెక్కొండ మే 19:** వరంగల్ జిల్లా మండల సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య (1913 – 1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన, సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు.[1] ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ–ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. ఒక మహాసభ సందర్భంగా సభా ప్రాంగణంలో మలవిసర్జన చేస్తున్న వ్యక్తులను ఇది తగదని తెలిపిన వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో ఎత్తి మలవిసర్జన దూరంగా పడవేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య.పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు.[2] తండ్రి నుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాట య్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహి



త్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని తెలిపారు. సిపిఎం నాయకులు ఉంద్రాది రాజు బొడ్డుపల్లి వెంకన్న పటేల్ లచ్చుమ్మ కోడూరు వీరస్వామి మేడ మల్లయ్య ఉంద్రాతి వెంకన్న లింగాల మల్లయ్య బొడ్డు రవిగజ్జల గోపాల్ మల్లయ్య యాదగిరి పాల్గొన్నారు.

# సుందరయ్య కమ్యూనిస్టు ఉద్యమంలో "వేగుచుక్క"

**● సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు**

**తొలి అక్షరం/నెల్లికుదురు/ మే 19:**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా, తెలంగాణ సాయుధ పోరాటంలో వేగుచుక్క లాంటివారని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.సోమ వారం మండల కేంద్రంలో సుందరయ్య 40వ వర్ధంతి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తోట యాకయ్య అధ్యక్షతన నిర్వహించగా సుందరయ్య చిత్ర పటానికి పూలమా లలు వేసినివాళులు అర్పించాగా అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైదులు పాల్గొని మాట్లాడుతూ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యస్వతంత్ర సమరయోధుడు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య నాయకులలో ఒకరు అని కొనియాడారు.సుందరయ్య అంతర్జాతీయ వాదానికి జాతీయ స్ఫూర్తి,నేడు ప్రపంచీకరణ పేరుతో జరిగే ఆర్థిక వలసవాదం దేశాన్ని కబళిస్తున్న వేళ సుందర య్య లాంటి నేతల అవసరమని మరింత స్పష్టమవుతుందన్నారు.



బౌలజాతి కంపెనీలు రైతుల భూములను ఆక్రమిస్తు న్నప్పుడు విదేశీ పెట్టుబడులు కార్మిక శక్తిని చేరబడుతున్నప్పుడు హక్కులు తూడచి పెడుతున్నప్పుడు ఆర్థిక శాసనాల పేరిట మానవ హక్కులు తూడిచి పెడుతున్నప్పుడు సుందరయ్య జీవితం మనకు ఎనలేని బలం స్ఫూర్తినిచ్చిందన్నారు.ఎదురు తిరిగే మతోన్మాదంతో మగ్గిపోతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య దారి చూపుతాడు. నూతన జనసత్వాలను ఇస్తాడు. విప్లవ శాస్త్రంగా సత్యం కోసం జీవితాన్ని ధారబోసిన విశ్వ మానవ పతాకము అతడు అని అన్నారు. ఆయన జీవితం బడుగు బలహీనవర్గాల కోసం సమానత్వం కోసం వ్యవసాయ కూలీల బతుకుల కోసం వ్యవసాయ కార్మిక సంఘం పెట్టి వారి హక్కుల కోసంనిత్యం పోరాటాలు చేసిన ఘనుడు అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్. పుల్లయ్య, బానాల యాకయ్య, బోల్లం ఎల్లయ్య, తొట నర్సయ్య,ఘణపురం ఎల్లయ్య ,కొట్టం వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

**● ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోళ్లపై క్షేత్రస్థాయిలో పర్యటనలు, తనిఖీలు**

**● రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**● ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్,చిన్నగూడురు మండలంలోని చిన్నగూడురు, విస్సంపల్లి,ఉగ్గంపల్లి, శనిగపురం,కంబాలపల్లిలో మెప్మా, ఐ.కె.పి వారు నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన వివరాలు మద్దతు ధర చెల్లించిన వివరాలు మొదలగు అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,



అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యంలో సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు.ధాన్యం కొనుగోళు ,, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు,గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు.గత పది రోజులుగా ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ



చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం కోసం షిఫ్ట్ వారిగా పనిచేస్తూ నిరంతరం రైతులు లారీ కాంట్రాక్టర్స్, హమాలీలు, సంబంధిత కేంద్రాల ఇన్చార్జిలకు సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు,.

# అల్లుడిని చంపిన కేసులో నిందితుల అరెస్ట్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 19:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం బల్లార్ష ప్రాంతానికి చెందిన లకావత్ బాల అను వ్యక్తితో పెళ్లి చేసినాడు, వారికి ఇద్దరు కుమారులు. గత 5 సం,,ల నుండి భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాదులో పని




చేసుకుంటూ నివసిస్తున్నారు. ఈ క్రమంలో మృతుని భార్య మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో గొడవలు జరిగే క్రమంలో మృతుని భార్య మౌనిక ధర్మారం తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి రాగా, ఇట్టి విషయంలో తేదీ:17/5/2025 రోజున సాయంత్రం మృతుడు అగు లకావత్ బాల మరియు తన అన్న లకావత్ బావుసింగ్ లు ఇద్దరు ధర్మారం తండాకు వెళ్లి బాల తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ పడుచుండగా ఇంతలో తన భార్య మరియు అత్తమామలు అందరూ గొడవపడి మృతుడిని చంపాలనే ఉద్దేశంతో మృతుడి కళ్ళల్లో కారం చల్లి, చేతులతో కొట్టి, మామ బానోత్ వీరన్న కత్తితో మృతిని ఛాతి ఎడమవైపున పొడవగా రక్త గాయాలతో ఉన్న మృతుడిని అంబులెన్స్ లో మహబూబాబ్ గ వ ర్న మె ం ట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రాత్రి 10 గంటల సమయంలో చనిపోయినాడు .ఈ కేసులో నిందితు లను అరెస్ట్ చేసిన విషయంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో ప్రతిభ కనపరచిన మహబూబాబాద్ రూరల్ సర్కిల్ సీఐ పి సర్వయ్య, కేసముద్రం ఎస్సై జి.మురళీధర్ , పి ఎస్ ఐ.రవికిరణ్ మరియు సిబ్బంది ఐలయ్య, రాజు, వెంకన్న, రాజేందర్ లను , ఎస్పీ మహబూబాబాద్ అభినందించారు.

# ఆధ్యాత్మికతోనే గ్రామాల్లో ఐక్యత

- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ
- వెలిజర్ల శివాలయాన్ని సందర్శించిన ఎంపీ డీకే అరుణ
- బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు
- ఎంపీ డీకే అరుణ వెంట పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితర నాయకులు

**తొలి అక్షరం/ఫరుక్ నగర్ ,మే 19:** ఆధ్యాత్మిక తత్వంతోనే గ్రామాల్లో ఐక్యత వెల్లివిరిస్తుందని స్నేహభావం పెంపొందిస్తుందని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, గ్రామ శివాలయ దేవాలయ పునర్నిర్మాణం తదితర వేడుకలకు పాలమూరు పార్లమెంటు సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు.






గ్రామస్తుల ఆహ్వానం మేరకు డీకే అరుణతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు, షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్, బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్, శ్యాంసుందర్ రెడ్డి, కుడుముల బాలరాజ్, ఇస్నాటి శ్రీనివాస్, గిరిజన నాయకులు లష్కర్ నాయక్, రంగయ్య గౌడ్,ఎదిరా రాజు, బోయ అశోక్ మిద్దె గణేష్ మహేష్ అనిల్ కుమార్ గౌడ్ రాజు నాయక్ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. గ్రామాలు శివాలయాన్ని పునర్నిర్మాణం చేయడం సంతోషకరమైన విషయమని గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఎంతో ముఖ్యమని తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల ఈ గ్రామంలో భారతీయ జనతా పార్టీకి మంచి మెజార్టీ లభించిందని ఈ సందర్భంగా డీకే అరుణ ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయాలను పునః నిర్మించుకుందాం.. హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం..

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- వెలిజర్ల గ్రామంలో శివాలయం,రామాలయం,బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి..

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, మే 19:** రంగారెడ్డి జిల్లా,ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో శివాలయం,రామాలయం మరియు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారితో పాటు యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్, శ్రీనివాస్ చారి, దొడల వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూబొడ్రాయి పండుగ గ్రామదేవతను (బొడ్రాయి) పూజించే ఒక సాంప్రదాయమని, బొడ్రాయి అనేది





గ్రామం యొక్క పునాది రాయి అని,ఇది గ్రామం యొక్క సంక్షేమానికి చిహ్నంగా భావిస్తారని అన్నారు.దేవాలయాలను పునః నిర్మించుకుందామని,అదేవిదంగా హిందూ ధర్మన్ని పరిరక్షించుకోవాలని అన్నారు.ముఖ్యం గా యువత హిందూ ధర్మ రక్షణకై పాటు పడాలని అన్నారు.ఇంత గొప్ప కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వెలిజర్ల గ్రామస్తులకు ఆ పరమ శివుని యొక్క కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని,షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో నరేష్, ముఖుందం గౌడ్, శంకర్ నాయక్, సాయి, సురేష్ఆ శివ ప్రశాంత్ రెడ్డి, చంద్రకాంత్ (బబ్లు) సుధాకర్ నర్సింలు శ్రీనివాస్ తిరుపతయ్య రాజు దేవేందర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు...

- పుకార్లు నమ్మొద్దు..
- అనర్హులను ఎంపిక చేసి.. అభాసుపాలు కావొద్దు
- అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచన

**తొలి అక్షరం/శంకరపట్నం,19:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో 60 మంది లబ్ధిదారులకు రూ.15.49 లక్షల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తొలి ధపా జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరో విడుతలో తప్పకుండా వారికి చోటుదక్కుతుందన్నారు. ఈ విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఎవరూ కూడా పుకార్లు నమ్మొద్దన్నారు. ఇదే క్రమంలో అధికారులు కూడా అర్హులనే లబ్ధిదారులకు ఎంపిక చేయాలని, అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసి అభాసుపాలు కావొద్దని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించే ఆర్థిక సహాయాలను ఏ మాత్రం జాప్యం లేకుండా చెక్కులు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఆర్థిక సహాయాల మంజూరు, చెక్కుల పంపిణీని వేగవంతం చేశామని, ఇప్పుడు 15రోజులకోసారి చెక్కులు పంపిణీ





చేస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక లేమి సమస్యలను ప్రజలు ముఖ్యంగా రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో బృహత్తరమైనదని,ఇప్పటివరకు దొడ్డు బియ్యం తిన్న ప్రజలు సన్నబియ్యంతో నాలుగు వేళ్లు నోట్లోకి వెళుతునందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 23న శంకరపట్నం మండలంలోని తాడికల్, ఆముదాలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణప్రసాద్, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, మొలంగూరి సదానందం, ఎండీ ఖాజామొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. **సీతారాముల కళ్యాణానికి కవ్వంపల్లి హాజరు:-** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో శ్రీ వాలీ సుగ్రీవాంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం కన్నాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలతోపాటు ఆశీర్వచనాలు అందజేశారు.

## ఏఐవైఎఫ్ జాతీయ జాతీయ కార్యదర్శిగా సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ

**తొలి అక్షరం/హనుమకొండ, మే 19:**అఖిల భారత యువజన సమైక్య జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్ లోని చారిత్రక తిరుపతి నగరంలో రాజేందర్ భవన్ లో నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఈ సభలో జాతీయ నూతన కమిటీని ఎన్నుకోగా.. తెలంగాణ వరంగల్ ప్రాంతానికి చెందిన డాక్టర్ వలీ ఉల్లాఖాద్రిని జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వలీ ఉల్లాఖాద్రి తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి కాకతీయ విశ్వవిద్యాలయ



వేదికగా అనేక ఉద్యమాలు నడిపించి 150 పైన పోలీసు కేసులు, జైలు జీవితాలను సైతం ఎదుర్కొని విద్యార్థి జేఏసీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఆ తరువాత ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పని చేశారు. ఢిల్లీ జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో సంగం విజయానికి ప్రధాన భూమిక పోషించాడు. దేశ వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించమే కాకుండా తెలంగాణ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలపై కెసిఆర్ పాలన కూడా అనేక పోరాటాలు నిర్వహించారు. కెసిఆర్ అరాచక పాలనకు వ్యతిరేకంగా ఆయన మీద పోరాటాలు చేసి ఆయన గద్దె దించారు . వలీ ఉల్లాఖాద్రి నేడు ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పలువురు విద్యార్థులు, యువకులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా అలువాల రాజేందర్

**తొలి అక్షరం/పెద్దపల్లి:** చాకలి ఐలమ్మ పోరాట యోధురాలి ఆశయ సాధనే లక్ష్యంగా, మన రజక సంఘ అభివృద్దే ధ్యేయ ంగా ముందుకు సాగుతారని ఆశిస్తూ, మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి గా పెద్దపల్లి మండలం రాఘ వపూర్ గ్రామానికి చెందిన అలువాల రాజేందర్ ని నియమి ంచడం జరిగిందని. ఈ నియామకం తక్షణమే అమలోకి వస్తుందని మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ తెలిపారు.ఆలువాల రాజేందర్ మాట్లాడుతూ.. నా నియమాకానికి సహకరించిన జాతీయ అద్యక్షులు కొల్లూరిమల్లేష్, రాష్ట్ర ఉప అద్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, జిల్లా అద్యక్షులు బొడ్డుపల్లి రమేష్, మైలారం నాగరాజ్, నవీన్, కుమార స్వామి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒయాసిస్ జననీ బస్సు యాత్ర ప్రారంభం




**తొలి అక్షరం/హైదరాబాద్, మే 19 :** మాతృత్వ మాసంగా మే నెలను జరుపుకోవడానికి మదర్స్ డే సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో ఒయాసిస్ జననీ బస్సు యాత్రను విజయవాడ నుండి మొదలు పెట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంతటా 30 రోజుల పాటు, 30 పట్టణాలలో జర్నీ అనే ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించిందని ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ యాత్రను ముఖ్య అతిథిగా విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ ఎం.కృష్ణ చైతన్య, ఇతర ప్రముఖులతో కలిసి ఈ ఈ యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. డాక్టర్ త్రిపుర, డాక్టర్ వెల్లంకి శ్రీదేవి, డాక్టర్ సోమలత పాల్గొన్నారు.

## దీక్ష విరమించిన బీసీ కులాల సంఘాల నాయకులు

**- బీసీ జన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 19 :** 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కొల్లాపూర్ లో రాజా బంగ్లా ముందు బీసీ జన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అన్ని బీసీ కుల సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్ష పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు దీక్ష కొనసాగడం జరిగింది. దీక్ష విరమణ పెబ్బేటి కృష్ణయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేయడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**తొలి అక్షరం/కోరుట్ల మే 19:** మెట్ పల్లి లోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ మరి యు మెట్ పల్లి మండలానికి చెందిన 12,614,616/- ఒక కోటి ఇరవై ఆరు లక్షల పద్నాలుగువేళ ఆరు వందల ప దహారు రూపాయల విలువగల 126 కల్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



# కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు

**• తెరంగేట్రానికి సిద్ధంగా రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ**



సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు అరంగేట్రం చేయబోతున్నాడు. పెద్ద కుమారుడు, రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నారని, గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా సోషల్ మీడియాలో జయకృష్ణకు సంబంధించిన ఓ ఫొటో షూట్ బయటకు రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. బ్లాక్‌సూట్‌లో మెస్మరైజింగ్‌లో లుక్‌లో కనిపించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కాగా జయకృష్ణ లండన్‌లో నటనలో ప్రొఫెషనల్ – ట్రైనింగ్ తీసుకున్నాడు. అయితే తాజాగా జయకృష్ణను తెలుగు చిత్రసీమలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సిద్ధం అయ్యాడు. ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' లాంటి చిత్రాలతో బోల్డ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకు న్న అజయ్ భూపతి దర్శకత్వం జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నట్లు– సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మించనున్నాయి. అంటే ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఇద్దరు ప్రముఖ నిర్మాతలు సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. అయితే అజయ్ భూపతి మాత్రం ప్రస్తుతం 'మంగళవారం 2'తో బిజీగా ఉన్నప్పటికీ, జయకృష్ణ డెబ్యూ సినిమాను కూడా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నాడట. కాగా ఈ సినిమా కథ యాక్షన్, ఎమోషన్ తో యువతను ఆకర్షించేలా ఉంటుందని అంటున్నారు. అంతే కాదు మహేష్ బాబు ఈ ప్రాజెక్ట్‌ను దగ్గరుండి చూస్తూ, కొన్ని నిర్మాణ అంశాల్లో కీలక సలహాలు ఇస్తున్నాడని సమాచారం.

# మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది

**నటుడు జూనియర్ ఎన్టీఆర్ మనోగతం**



జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వత దేవర–2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్న నే ట్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటు–న్నాడు.



# రాజ్-సమంతల వ్యవహారం

**• ఆసక్తి రేపుతోన్న రాజ్ భార్య పోస్ట్**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు.కానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్ట్‌లు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్–రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమె వీరిద్దరిని ఉద్దేశించే పెడుతున్నట్లు–గా కామెంట్స్ వినిపిస్తున్నాయి.




# ఆర్ముగ్‌కుమార్ ఆదుకోవడంతోనే ఈ స్థాయిలో ఉన్నా...

**• తమిల నటుడు విజయ్ సేతుపతి వెల్లడి**

తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. విలక్షణ నటుడిగా అన్ని భాషల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా ఎలాంటి పాత్ర అయిన పడించగల సతా ఉన్నవాడు. ముఖ్యంగా విలన్‌గా విజయ్ యాక్టింగ్‌కి విపరీతమైనా ఫ్యాన్ ఫాలోయింద్ ఉంది. ప్రస్తుతం 'ఏస్'సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విజయ్ తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలి రోజుల్ని గుర్తుచేసుకున్నారు. విజయ్ మాట్లాడుతూ.. ' కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో 'వర్ణం' అనే సినిమాకు ఆడిషన్‌కు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాక సీన్ చెప్పి డైలాగులు కూడా నన్నే రాసుకొని నటించమన్నారు. అప్పుడే తెలుసుకున్న నేను డైలాగులు కూడా రాయగలనని. ఆర్ముగ కుమార్ ఆ టీమ్‌కు నా పేరు సజెస్ట్ చేశారు. అలా ఆ సినిమాలో అవకాశం వచ్చింది. అలాగే క్లాసిక్ మూవీ '96'లో నేను నటించడానికి కూడా ఆయనే కారణం. 'ఒకసారి ఈ సినిమాకు విజయ్ సేతుపతి ఆడిషన్ తీసుకోండి. పాత్రకు సరిపోడు అనుకుంటే తిరస్కరించండి' అని ఆర్ముగ కుమార్ '96' టీమ్‌కు చెప్పారు. మనం అంటూ ఒక స్థాయి వచ్చాక ఎవరైనా సహాయం చేయడానికి ముందుంటారు. కానీ మనం ఎవరో తెలియనప్పుడు కూడా సహాయం చేయడం గొప్ప. ఆ సాయం చీకటితో నిండిన ఇంట్లో దీపం వెలిగించడం లాంటింది. అలా నా జీవితంలో ఆ దీపాన్ని వెలిగించిన మనిషి ఆర్ముగ కుమార్. అతడికి ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విజయ్ సేతుపతి అన్నారు.

# థియేటర్ యజమాన్యాలతో ఎగ్జిబిటర్ల విభేదాలు

**• జూన్ 1నుంచి థియేటర్ల బంద్ ఆలోచన**



తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. రెంటల్ బేసిస్‌లో సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఆదివారం ఏర్పాటు– చేసిన సమావేశానికి నిర్మాతలు దిల్ రాజు, సురేశ్ బాబుతోపాటు– 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. చాలా రోజులుగా పర్సంటేజీలపై ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య చర్చ నడుస్తోంది. రెంటల్ పద్ధతిలో సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని ఓ వైపు ఎగ్జిబిటర్లు అంటుండగా.. మరోవైపు వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఎగ్జిబిటర్ల జాయింట్ మీటింగ్‌లో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. నిర్మాతలకు ఇందుకు సంబంధించిన ఓ లేఖ రాయాలని సమావేశంలో తీర్మానించారు.



# త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్న విశాల్..



ప్రముఖ నటుడు విశాల్ త్వరలో పెళ్లిపీటలెక్కనున్నాడు. ప్రస్తుతం ఆయన పెళ్లి టాపిక్ టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లోనూ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పెళ్లి వార్తలను విశాల్ సైతం ధ్రువీకరించిన విషయం తెలిసిందే. తాజాగా నటుడు చూసుకోబోది ప్రముఖ హీరోయిన్ సాయి ధన్సికనేనని సమాచారం. గత కొంతకాలంగా ఇద్దరు ప్రేమలో ఉన్నారని.. పెళ్లికి ఇటీవల రెండు కుటుంబాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తున్నది. త్వరలోనే వివాహబంధంతో ఒక్కటి కాబోతున్నట్లుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటి వరకు విశాల్ గానీ, ధన్సిక కానీ స్పందించలేదు.

# బాలనటుడు భరత్‌కు మాతృవియోగం



టాలీవుడ్ నటుడు, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ భరత్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి కమలహాసిని ఆదివారం రాత్రి చెన్నైలో గుండెపోటుతో మరణించారు. ఆమె అకాల మరణంతో భరత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. సినీ ప్రముఖులు, సన్నిహితులు ఆయనకు ఫోన్ చేసి ధైర్యం చెబుతున్నారు. బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్.. ప్రస్తుతం పలు చిత్రాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తున్నారు.తెలుగులో అంజి సినిమాతో కెరీర్ ప్రారంభించాడు. రెడీ, ఢీ, దూకుడు, హ్యాపీ, దేనికైనా రెడీ ఇలా తెలుగు, తమిళ భాషల్లో వందకుపైగా సినిమాల్లో నడించాడు. రెడీ, బిందాస్ సినిమాల్లో నటనకుగాను నంది అవార్డులు అందుకున్నాడు.